WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-1-2025



## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు

ఖమ్మం సిటి, జనవరి 15, మహా

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన పాలకవర్గంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్లు, 4 మంది కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.



02

## గ్రానైట్ లారీల కారణంగా ట్రాఫిక్ సమస్యలు




02

ఖమ్మం నగరంలోని రవాణా నియంత్రణలో లోపాలు కొనసాగుతున్నాయి. గ్రానైట్ లారీలు అధిక లోడుతో రవాణా చేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నాయి. బుధవారం బైపాస్ రోడ్డు బ్రిడ్జిపైన అధిక లోడుతో వచ్చిన లారీ, ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించిపోయింది.



# అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

03

### సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- 4 క్రొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మహా

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.



## సార్.. నీళ్ళు ఇచ్చిండ్రూ.. రైతన్నలు మస్తు ఖుషి అయ్యిండ్రూ

- చౌటపల్లి చెరువుకు లిఫ్ట్ ద్వారా నీళ్లు
- హర్షం వ్యక్తం చేసిన మూడు గ్రామాల రైతులు

03

సార్.. నీళ్ళు ఇచ్చిండూ..మా బతుకులు మార్చిండు.. మాకు ఇప్పటి నుంచి మస్తు నీళ్ళోస్తయ్.. ఇన్నేళ్ళు నీళ్ళు లేక ఇబ్బందిపడినమ్.. నీళ్ళు ఇస్తమని బీఆర్ఎస్ నేతలు పదేళ్ళు మోసం చేసింద్రు..

FOLLOW: @ANNTELUGU
16-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేరిస్తే రూ.25,000!

**ఖమ్మం, మహా:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని గోల్డెన్ అవర్ (తొలి గంట)లో ఆస్పత్రికి చేరిస్తే ఇచ్చే రివార్డును కేంద్రం పెంచనుంది. గుడ్ సమరిటన్స్ (ఉత్తమ పౌరులు)కు ప్రస్తుతం ఇచ్చే ?5 వేలను ?25వేలకు పెంచుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గాయపడ్డ గంటలో చికిత్స అందితే బాధితులు కోలుకునే అవకాశం ఎక్కువ. అందుకే దీన్ని గోల్డెన్ అవర్ అంటారు. కేసులు, తదితర భయాలతో క్షతగాత్రులను చాలామంది ఆస్పత్రులకు తీసుకెళ్లట్లేదు.



# అరుదైన శస్త్ర చికిత్స

**మధిర, జనవరి 14, మహా:** పట్టణ పరిధిలోని కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ ఆసుపత్రి నందు అరుదైన శాస్త్ర చికిత్సను నిర్వహించారు మధిర మున్సిపాలిటీ పొరుగున ఉన్న ఆంధ్ర ప్రాంతమైన తాళ్లూరు గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అతని చెవి పూర్తిగా తెగిపోయింది స్థానికులు కుటుంబ సభ్యులు వైద్యం కోసం అత్యవసర పరిస్థితుల్లో పట్టణంలోని కెవిఆర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు ఆసుపత్రి అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు సకాలంలో స్పందించి అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి అక్కడే అతి కష్టతరమైన శస్త్ర చికిత్సను చేసి పూర్తిగా తెగిపోయిన అతని చెవి భాగాన్ని యధాస్థానంలోనే అమర్చారు దీంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ డాక్టర్ కోటా రాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## శబరిమలై ను దర్శించుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, జనవరి 15, మహా:** మకర సంక్రాంతి సందర్భంగా శబరిమలలో ప్రత్యేకత నెలకొంది. ఈ పవిత్రమైన రోజున అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునే భక్తుల తాకిడి ఉత్సాహంగా కొనసాగింది. ఈ క్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన సోదరుడు వద్దిరాజు వెంకన్నతో కలిసి శబరిమల శ్రీవారిని దర్శించుకున్నారు. వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. సంప్రదాయబద్ధంగా మలయాళీ భక్తుల విధానాలను అనుసరించి, అయ్యప్ప స్వామి ఆచారాలను పాటిస్తూ స్వామివారి పాదాలకు మాలధారణ చేసి, శబరిమల అడవుల్లో కలశాబిషేకం చేశారు. మకర జ్యోతి దృశ్యానికి ముందుగానే స్వామి వారిని దర్శించుకోవడం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు శబరిమల చేరుకున్నారు. మకర సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొనడంలో వచ్చే ఆధ్యాత్మిక అనుభూతిని గురించి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు. ఆయన్ను దర్శనం అనంతరం మీడియా ప్రతినిధులు పలకరించారు. "శబరిమల యాత్ర ఒక పవిత్ర అనుభూతి. ప్రతి సంవత్సరం మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం ఒక అద్భుతమైన అనుభవం. భక్తుల కోసం ప్రభుత్వం నిర్వహణలో గొప్పగా పనిచేస్తుంది. అందరూ నియమాలను పాటిస్తూ, భక్తి భావంతో పాల్గొనడం సంతోషకరం" అని ఆయన పేర్కొన్నారు.



## గ్రానైట్ లారీల కారణంగా ట్రాఫిక్ సమస్యలు

**ఖమ్మం సిటి, జనవరి 15, మహా:** ఖమ్మం నగరంలోని రవాణా నియంత్రణలో లోపాలు కొనసాగు తున్నా యి. గ్రానైట్ లారీలు అధిక లోడుతో రవాణా చేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు కారణమవు తున్నాయి. బుధవారం బైపాస్ రోడ్డు బ్రిడ్జిపైన అధిక లోడుతో వచ్చిన లారీ, ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించిపోయింది. ప్రజలు గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధిక లోడ్ కారణంగా రోడ్లపై ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా శాఖ పర్యవేక్షణ లేకపోవడం వల్ల లారీ డ్రైవర్లు ఇష్టానుసారంగా నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు



**ఖమ్మం సిటి, జనవరి 15, మహా:** ఖమ్మం వ్యవ సాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన పాలకవర్గంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్లు, 4 మంది కోఆప్షన్ సభ్యులు ఉన్నారు. ఈ పాలకవర్గం రెండు సంవత్సరాల పదవీకాలం పాటు కొనసాగుతుంది.మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎర్రగర్ల హనుమంతరావును, వైస్ చైర్మన్‌గా తల్లాడ రమేష్‌ను నియమించారు. పాలకవర్గ సభ్యులుగా బానోతు రమేష్, రెంటాల ప్రసాద్, షేక్ లతీఫ్, వడ్లమూడి శైలజ, వెనిగళ్ల బాబు, తమ్మినేని నాగేశ్వరరావు, అంగడాల నరసింహారావు, చెరుకూరి సీతారాములు, ఆంగోత్ చిట్టిబాబు, బానోతు భీమా నాయక్, మొర్రి మేకలనాగేశ్వరరావు, బోజడ్ల సత్యనారాయణ నియమితులయ్యారు. అదనపు సభ్యులుగా వివి వెంకట పాలెం పిఏసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మున్సిపల్ చైర్ పర్సన్ నియమితులయ్యారు.నూతన పాలకవర్గం మార్కెట్ అభివృద్ధి కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని సభ్యులు పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే తమ ప్రథమ కర్తవ్యమని వారు హామీ ఇచ్చారు. మార్కెట్ వృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై నూతన పాలకవర్గం కీలక పాత్ర పోషించనుంది.

## కాకరవాయి యాదవ సంఘం కమిటీ ఎన్నిక



**తిరుమలాయపాలెం,జనవరి 15, మహా:** కాకరవాయి గ్రామంలో ఐదు సంవత్స రాలకు ఒకసారి జరిగే చౌడమ్మ యాదవ సంఘం సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరిగిన కాక రవాయి గ్రామ అధ్యక్షుడిగా బోర లింగయ్య యాదవ్,ఉపాధ్యక్షుడిగా గుండాల వెంకన్న యాదవ్ ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. బుధవారం కాకరవాయి గ్రామంలోని స్థానిక పశువుల ఆసుపత్రి ఆవరణంలో నిర్వహించిన సభలో యాదవ సంఘం విస్తృతస్థాయి సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బోర లింగయ్య యాదవ్ మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, యాదవులని ఒకే తాటిపైకి తెచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## సార్.. నీళ్ళు ఇచ్చింద్రూ.. రైతన్నలు మస్తు ఖుషి అయ్యింద్రూ



**పాలేరు, జనవరి 15, మహా:** సార్.. నీళ్ళు ఇచ్చిండూ..మా బతుకులు మార్చిండు.. మాకు ఇప్పటి నుంచి మస్తు నీళ్ళొస్తయ్.. ఇన్నేళ్ళు నీళు ళ్ళ లేక ఇబ్బందిపడినమ్.. నీళ్ళు ఇస్తమని బీఆర్ఎస్ నేతలు పదేళ్ళు మోసం చేసింద్రు.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మా సమస్య చెప్పిన వెంటనే స్పందించి ఆరు నెలల్లో కాలువలు తవ్వించి, నీళ్ళు ఇచ్చింద్రు.. ఆయనకు మా ఊరి రైతులు రుణపడి ఉంటాం అంటూ చౌటపల్లి గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలోని రైతులకు సాగు నీరు సరఫరా సక్రమంగా జరగడం లేదు. తద్వారా సక్రమంగా పంటలు పండటం లేదు. రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గంలో ఉన్న బిడు భూములకు నీళ్లను అందించాలనే సంకల్పంతో పాలేరు చెరువు నుండి బచ్చోడు దాక పైప్ లైన్ వేసి నీళ్లను అందించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన అకాల వరదల్లో అంత మునిగి పోవటం వలన, ట్రాన్ఫుర్మ్ సామాన్లు దొంగలు దొంగిలి%శీ%చద%శీ% నీటి సరఫరా నిలిచిపోయింది. చెరువుల్లోకి నీళ్ళు రావడం లేదు. దీంతో గతంలో టీఆర్ఎస్ నేతలకు రైతులు సమస్యను వివరించారు. కానీ ఆ నేతలు స్పందించలేదు. కాగా ఇటీవలే చౌటపల్లి, బోడియాతండా, పురియా తండా గ్రామ రైతులు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పరిస్థితిని తెలియచేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డికి చెప్పగా వారు స్పందించి వారం రోజుల్లో ఆ పనిని పూర్తి చేయించి సంక్రాంతి పండుగ రోజున నీళ్లు విడుదల చేయించి రైతుల మొహాల్లో ఆనందం కల్పించారు. నీళ్లు రావడంతో యాసంగి పంట కూడా పండుతుందని రైతులు, గ్రామ నాయకులు కొవ్వూరి పెద్ద వెంకట్ రెడ్డి, కందల రవి, బోడ వీరు నాయక్, మక్కా రామకృష్ణ, గండు రామన్న తుర్కా వెంకన్న గుర్రాల నాగన్న వెంకన్న, గుమ్మడేల్లీరాజు, మల్లయ్య, వెంకన్న, అందరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు...నీళ్ళు రావడంతో మూడు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## అదృశ్యమైన యువకుడి శవం లభ్యం



**ఖమ్మం రూరల్ , జనవరి 15, మహా:** ఖమ్మం రూరల్ మండలంలో సంజయ్ అనే యువకుడి శవం లభ్యమవడం సంచలనంగా మారింది. ఈ నెల 13న రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన సంజయ్ (22) తన అన్నకు "నన్ను చంపేస్తున్నారు" అంటూ వాయిస్ మెసేజ్ పంపిన తర్వాత అదృశ్యమయ్యాడు. పండుగరోజైన మంగళవారం రఘునాథపాలెం మండలంలోని తనికెళ్ల వద్ద సాగర్-ఎన్ఎస్పీ కాలువలో ఆయన శవంగా తేలాడు. బుధవారం శవపరీక్ష పూర్తయిన తర్వాత సంజయ్ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు కరుణగిరి బైపాస్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సంజయ్ మృతి పట్ల బాధ్యత వహించి న్యాయం చేయాలని, మృతికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వారిని సముదాయించేందుకు రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏసీపీ తిరుపతిరెడ్డి కాలనీల్లో గస్తీ పెంచి నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సంజయ్ మృతికి గల కారణాలను నిర్ధారించి, న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఆ హామీతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. ధర్నా కారణంగా సుమారు అరగంట పాటు రహదారిపై ట్రాఫిక్ స్థంభించింది. పోలీసులు ఆ తర్వాత ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. సంజయ్ మరణానికి గల అసలు కారణాలు తెలుసుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి విచారణ కొనసాగిస్తున్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు



**ఖమ్మం, జనవరి - 15, మహా:** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయా లన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్ధిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 12 వేలు..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు.

### క్రొత్త రేషన్ కార్డుల జారీ

క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

# స్నేహం, ఐక్యతను పెంపొందించేవి

# గ్రామీణ క్రీడలు

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**సింగరేణి, జనవరి 15, మహా:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. యువతీ యువకులను ఉత్సాహపరచడానికి గ్రామీణ క్రీడలు, ముగ్గుల పోటీలు, శంషా నిమ్మకాయ, కుండ కొట్టుడు వంటి పోటీలు నిర్వహించడం ద్వారా పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువతకు ఐక్యత, స్నేహం, సుహృద్భావ వాతావరణం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భాన్ని యువతీ యువకుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మీయతను పెంచే దిశగా ఉపయోగించుకోవాలనే ఆవశ్యకతను చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను పెంపొందించడానికి సంక్రాంతి పండుగను అద్భుతమైన మాధ్యమంగా ఉపయోగించుకోవాలని నరసయ్య సూచించారు. గ్రామీణ క్రీడలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు కాంపాటి పృథ్వి, గుమ్మడి పవిత్ర, టిపిటిఎఫ్ నాయకులు గుమ్మడి పాపారావు, గుమ్మడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### మద్యంతో ప్రభుత్వాలు లాభపడుతున్నాయ్

గుమ్మడి నరసయ్య సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ విష సంస్కృతి, అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, పేదరికం, మోసాలు, స్త్రీలపై అత్యాచారాలు వంటి అంశాలు అధికమవుతున్నాయని తెలిపారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రభుత్వాలు లాభపడుతున్నప్పటికీ, ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని విమర్శించారు. మద్యం వల్ల ప్రజలు ప్రక్కదారులు పడుతున్నారని, శ్రమ సంస్కృతి మరుగున పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సినిమాలు, టీవీ సీరియళ్ల ద్వారా ప్రజల్లో ఈర్ష, ద్వేషాలు, పగ, కక్షలు పెరిగి కుటుంబాల్లో కలతలు సృష్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా వ్యతిరేక సాహిత్యాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. సమాజంలో సానుకూల మార్పులను తెచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు.

### ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**వైరా, జనవరి 15, మహా:** గొల్లపూడి గ్రామంలో పులిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కనుమ సందర్భంగా ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు.అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య వీరికి ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు, నరసింహుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ఈ దేవాలయ ప్రాధాన్యం గొల్లపూడి గ్రామాన్ని భక్తుల పుణ్యక్షేత్రంగా నిలబెడుతోందని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు పొందాలని ప్రస్తావించారు.

## పార్టీ సభ్యత్వ నమోదు తొలి స్థానం మనదే



**వైరా, జనవరి 15, మహా:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ముందంజలో ఉందని, పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీటీడీ బోర్డు డైరెక్టర్ నన్నూరు నర్సిరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నన్నూరు నర్సిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నరసింహులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.సభ ప్రారంభంలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నన్నూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ప్రధాన ప్రమాణంగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పార్టీ కార్యాచరణపై సమాలోచనలు జరిపి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

## లబ్ధిదారులను నిష్పక్షపాతోగా ఎంపిక చేయాలి



**నేలకొండపల్లి, జనవరి 15 మహా:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా చేపట్టాలని ఎండిఓ యం ఎర్రయ్య సూచించారు. మండల పరిధిలోని రైతు వేదికలో బుధవారం వివిధ శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, కొత్త రేషన్ కార్డుల ఎంపిక కోసం అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 16 నుంచి 19వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలన్నారు. అధికారులు సర్వేను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహసీల్దార్ మాణిక్ రావు, ఎంఈవో చలపతిరావు, ఏఓ రాధ, ఐకెపి సిసిలు, పంచాయితీ కార్యాలయం, ఏఈలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ఖమ్మం సిటి, జనవరి15, మహా:** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు జిల్లా సంక్షేమ కార్యాలయంలో జె. ఎన్. టి. యు.కళాశాలలో భిఫార్మసీ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కేసా నవ్య కు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవై వేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ పరిశపుల్లయ్య తో కలసి సంక్షేమ అధికారి గోపాల్ రెడ్డి అందజేశారు.ఈసందర్బంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నతవిద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తిచేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలనికోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపుమధు,గౌండేలమురలీకృష్ణ , కేశా సత్యనారాయణ, పగిడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచి@ 46పంచాయితీలు

- మండలంలో మరో ఐదు కొత్త పంచాయతీలు
- రాష్ట్రంలోనే అతి ఎక్కువ పంచాయతీలు ఉన్న మండలంగా "కూసుమంచి" రికార్డు
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం.. ఆమోదించిన కేబినెట్, అసెంబ్లీ
- కొత్త పంచాయతీలతో కలిపి స్థానిక ఎన్నికలు నిర్వహణ




**ఒక మండలంలో 20 పంచాయతీలు ఉంటే పర్వాలేదంటాము..30 పంచాయతీలు ఉంటే ఎక్కువ అని అంటాము.. అదే 40 కంటే ఎక్కువ పంచాయతీలు ఉంటే.. వామ్మో అనక ఉంటామా..? నిజంగా అలాగే ఉంది ఈ మండలంలో పరిస్థితి.. ఇప్పటి వరకు 41 గ్రామ పంచాయతీలతో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న కూసుమంచి మండలంలో మరో ఐదు కొత్త పంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం తో మండలంలో మొత్తం 46 పంచాయతీలతో అతి పెద్ద మండలంగా రికార్డ్ లోకి ఎక్కనుంది. కొత్తగా పంచాయతీలు ఏర్పాటు కావడంతో పాటు చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఆ మండలం పై "మహా" పత్రిక ప్రత్యేక కథనం..**

**పాలేరు, జనవరి 15,మహా:** తెలంగాణ రాష్ట్రంలో మరి కొన్ని గ్రామాలు కొత్త పంచాయతీలుగా ఏర్పాటు కానున్నాయి. అందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం అమోదం తెలిపింది. కొన్ని గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదన చేయగా కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. రాష్ట్రంలో మొత్తం 200 గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపగా, కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

## నియోజకవర్గంలో 12 పంచాయతీలు..?

పాలేరు నియోజకవర్గం మొత్తం 12 గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించారు. పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో రెండు గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలోని నాలుగు గ్రామాలు కూసుమంచి మండలంలోని ఐదు గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ప్రాతిపాదన చేయగా, ఆయా పంచాయతీలు గ్రామ సభల ద్వారా తీర్మాణం చేసిన పంపించారు. అనంతరం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు.

## కూసుమంచి మండలంలో 5 కొత్త పంచాయతీలు..

కూసుమంచి మండలం మొత్తం ఏడు గ్రామాలను కలిపి ఐదు కొత్త పంచాయతీలుగా ఏర్పాటు అవుతుండగా, ఇందులో రెండు తండాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జుజ్జులరావుపేట పంచాయతీ పరిధిలో ఉన్న వాల్యతండాను, పక్కనే ఉన్న గుర్వాయిగూడెం తండాలను కలిపి గుర్వాయిగూడెం తండా పంచాయతీ గా ఏర్పాటు చేయనున్నారు. ఈ పంచాయతీ పరిధిలో మొత్తం 465మంది జనాభా కల్గి ఉన్నారు. అలాగే ఇప్పటి వరకు ఎర్రగడ్డతండా పంచాయతీకి ఒక కిలోమీటర్ దూరంలో 356మంది జనాభాతో కల్గి ఉన్న దుబ్బతండాను, జీళ్ళచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో ఉండి 2కిలోమీటర్ల దూరంలో 362 మంది జనాభాతో కల్గి ఉన్న గోపాలరావుపేట గ్రామాన్ని, గైగొళ్ళపల్లి పంచాయతీ పరిధిలో 1కిలోమీటర్ల దూరంలో 435మంది జనాభాతో కల్గి ఉన్న ఉడతలగూడెం గ్రామాన్ని కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయనున్నారు.అలాగే గైగొళ్ళపల్లి పంచాయతీ పరిధిలో రెండు కిలోమీటర్ల దూరంలో 477 జనాభాతో కల్గిన హట్యతండా, చింతలతండా గ్రామాలను కలిపి హట్యతండా పంచాయతీ గా ఏర్పాటు చేశారు. అయితే ప్రత్యేక పంచాయితీల ఏర్పాటుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. ఇప్పటికే అసెంబ్లీ, శాసనమండలి ఆమోదించగా, కేబినెట్ సైతం అమోదం తెలిపాయి.

### కొత్త పంచాయతీలు ఇవే..

| పంచాయతీ | జనాభా |
|---|---|
| దుబ్బతండా | 356 |
| ఉడతలగూడెం | 435 |
| గోపాలరావుపేట | 362 |
| గుర్వాయిగూడెంతండా | 465 |
| హట్యతండా | 477 |

### అతి పెద్ద మండలంగా "కూసుమంచి"

రాష్ట్రంలోనే అతి పెద్ద మండలంగా కూసుమంచి మండలం రికార్డుల్లోకి ఎక్కనుంది. ఇప్పటి వరకు 41 పంచాయతీలతో రాష్ట్రంలో నాల్గోవ స్థానంలో ఉన్న కూసుమంచి మండలం ఇప్పుడు ఐదు కొత్త పంచాయతీలు ఏర్పాటు అవుతుండటంతో మొత్తం 46 పంచాయతీలతో మొదటి స్థానంలోకి రానుంది. దేశంలో కూడా ఇన్ని పంచాయతీలు కల్గిన మండలం ఎక్కడ లేదని చెబుతున్నారు. భవిష్యత్ లో మరో నాలుగు పంచాయతీలు ఏర్పడే అవకాశం ఉంది. గన్యతండా, కొత్త తండా, చింతలతండా, హట్యతండా, సీతారామాపురం, పెద్ద పోచారం గ్రామాలు పంచాయతీలుగా మారే అవకాశం ఉంది. అదే జరిగితే కూసుమంచి మండలం 50 పంచాయతీలతో సరికొత్త రికార్డ్ ను అవిష్కరితం చేసే అవకాశం ఉంది.

### కొత్త పంచాయతీలలోనే రాబోయే సర్పంచ్ ఎన్నికలు..

తెలంగాణ రాష్ట్రంలో అతి కొద్ది రోజుల్లోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ ఎన్నికలు అన్ని పంచాయతీలలో జరుగుతాయి. అయితే ఇప్పుడే కొత్తగా ఏర్పాటైనా 200 పంచాయతీలలో కూడా పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన జీవో విడుదలైన కొద్ది రోజులకే ఆ గ్రామంలో పంచాయతీ కార్యాలయం, పోలింగ్ సెంటర్లను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఓటర్ లిస్ట్ ను కూడా ఇంతక మునుపు ఉన్న పంచాయతీల నుంచి వేరు చేసి వార్డులను విభజించనున్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా రిజర్వేషన్లు చేసి, ఆ తరువాత పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నారు.

# కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండిలా.. అర్హతలు ఇవే

**నెలకొండపల్లి, జనవరి 15 మహా:** రాష్ట్రంలోని లక్షలాది ప్రజలు



ఎప్పటి నుంచో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. వారందరికీ ప్రభుత్వ శుభవార్త చెప్పింది. ఈ నెల 26 అంటే, గణతంత్ర దినోత్సవం రోజు నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి. అయితే, తెలంగాణలో ఇటీవలె కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గ దర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాం.. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు. మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు. అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలెడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.




# అంగరంగ వైభవంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవము

**ఖమ్మం సిటి, జనవరి 15, మహా:** వికాస తరంగిణి ఆధ్వర్యంలో బుధవారం కమాన్ బజారు పుల్లఖండం టవర్స్ లో శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజజీయరు స్వామి వారి దివ్య మంగళాశాసనములు , శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజజీయరు స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా ఆరాధన, తీర్థగోష్టి అనంతరం శ్రీకృష్ణ గోశాల పర్యవేక్షణ నిర్వహించారు. అనంతరం జడ్పీ సెంటర్ పొలాస్ నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ వరకు శోభాయాత్ర జరిగింది. గోదాదేవి సాక్షాత్తు భూదేవి అవతారమని, శ్రీకృష్ణుని భర్తగా భావించి పూలమాలలతో చేసిన ఆరాధన విశేషమైందని, ఆమె త్యాగాన్ని రంగనాయకుడు స్వయంగా ఆదరించి వివాహం జరిగిందని పురాణ ప్రాశస్త్యం వివరించారు. గోదారంగనాథుల కళ్యాణం వీక్షించే భక్తులకు వివాహ ప్రాప్తి, దాంపత్య సౌఖ్యం, సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు పోల శ్రీనివాస్, భోజట్ల శాంతి శ్రీ, దొడ్డపనేని సాంబశివరావు, రవీంద్ర, మైత్రి, జెట్ల ప్రీతిరాణి, పుల్లఖండం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**రఘునాథపాలెం, జనవరి 15, మహా:** మండల పరిధి లోని పాపటపల్లి లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి..చిన్నా పెద్ద తేడా లేకుండా గ్రామస్తులంతా వేడుకల్లో పాల్గొన్నారు..పండుగ ని పురస్కరించుకొని సంస్కృతీ సంప్రదాయాలని ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు..విజేతలకి నగదు బహుమతులని అందించారు.ఇతర గ్రామాలకు చెందిన మహిళలు ఈ సంబరాలకు హాజరవ్వడంతో గ్రామం లో రోజంతా సందడి నెలకొంది.. ఈ ఉత్సవాల్లో సీనియర్ జర్నలిస్ట్ కురాకుల గోపి , మాజీ సర్పంచ్ దుంపటి నగేశ్ , గ్రామ పెద్దలు అప్పని శంకర్, చచ్చు లక్ష్మీ నారాయణ , వుయ్యూరు లక్ష్మయ్య, పావురాల ఉషాబాబు , పర్వత సైదులు తదితరులు హాజరయ్యారు..

## లబ్ధిదారులను నిష్పక్షపాతోగా ఎంపిక చేయాలి




**నేలకొండపల్లి, జనవరి 15 మహా:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా చేపట్టాలని ఎండిఓ యం ఎర్రయ్య సూచించారు. మండల పరిధిలోని రైతు వేదికలో బుధవారం వివిధ శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, కొత్త రేషన్ కార్డుల ఎంపిక కోసం అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 16 నుంచి 19వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలన్నారు. అధికారులు సర్వేను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహసీల్దార్ మాణిక్ రావు, ఎంఈవో చలపతిరావు, ఏఓ రాధ, ఐకెపి సిసిలు, పంచాయితీ కార్యాలయం, ఏఈలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# కనుల పండుగగా ముగిసిన సంక్రాంతి

**అశ్వారావుపేట, జనవరి 15, మహా:** సంక్రాంతి పండుగ అశ్వారావుపేట మండల వ్యాప్తంగా వైభవంగా జరిగింది. భోగి మంటల నుంచి కనుమ పండుగ వరకూ ప్రజలు సంప్రదాయాల నడుమ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పల్లెలు పండుగ కళతో నిండిపోగా, పట్టణాల్లో ఉంటున్నవారు సైతం స్వగ్రామాలకు చేరుకుని ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ–ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన అశ్వారావుపేట ప్రజలు కులమత భేదాలను పక్కన పెట్టి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇరురాష్ట్రాల ప్రజలు పరస్పరం కలసి పండుగ సంబరాల్లో పాల్గొనడం విశేషం. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి వెళ్లి కోడిపందాలు, ఇతర క్రీడలను ఆస్వాదించడం స్థానికులకు ప్రత్యేకమైన అనుభూతిని కలిగించింది. స్థానికంగా ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు, వాలీబాల్ టోర్నమెంట్లు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించగా, ఇవి యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## సాంప్రదాయ రీతిలో యువతుల సందడి

**పట్టుచీరలు, లంగా ఓణీలతో యువతులు పండుగ అందాన్ని, వంటలు, కొత్త బట్టలతో ప్రతి ఇంటా పండుగ కళకళలాడింది... ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.**

## సంబరాల్లో సమైక్యత...

పండుగ కోసం పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు సెలవులు పెట్టుకుని తమ కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు చేరుకోవడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని పంచింది. పండుగ ముగియడంతో వారు తిరుగు ప్రయాణం అవుతుండగా, గడిపిన పండుగ రోజులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంక్రాంతి ఉత్సవాలు అశ్వారావుపేట ప్రజల ఐక్యతకు, సంప్రదాయ ప్రేమకు ప్రతీకగా నిలిచాయి. పల్లె జీవితానికి పునర్జీవం పోసిన ఈ పండుగ సంబరాలు ఆనందం, ఐక్యతను ప్రతిఫలింపజేశాయి.







# మన మిర్చి ఠరుము ఘాటు...!

## విదేశాల్లో ఖమ్మం మిర్చికి తగ్గుతున్న గిరాకీ

**పడిపోతున్న ధరలు**

**మిర్చి పంటపై పురుగుమందుల అవశేషాలు**

**సగటున 40 సార్లు పురుగు మందుల పిచికారి**

**ఆర్గానిక్ పంటపై దృష్టి పెడుతున్న విదేశీయులు**

**పురుగుమందుల అధిక వినియోగం**

**ఖమ్మం, జనవరి 15, మహా:** మన మిర్చికి ఒకప్పుడు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా కూడా తన ప్రత్యేక పేరు తెచ్చుకుంది. రైతుల కష్టంతో కొనసాగుతున్న ఈ పంట, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. మిర్చి పంటపై ఆర్థికంగా, సామాజికంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గతంలో కంటే సార్వత్రికంగా పెరిగాయి. పంటల నాణ్యత తగ్గిపోవడం, అనవసరంగా పురుగుమందుల వాడకం, వృద్ధి చెందుతున్న ఖర్చులు ఇవన్నీ మిర్చి మార్కెట్లో తీవ్ర సమస్యలను ఉత్పత్తి చేస్తున్నాయి.

పురుగుమందుల అధిక వాడకం, ఖమ్మం మిర్చి పంటపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీని వలన విదేశీ మార్కెట్లో ఈ పంటకు తగ్గిన డిమాండ్, ధరలు పడిపోవడం, రైతులపై నేరుగా ఆర్థిక ఒత్తిడిని పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్ మార్పులు, అవి తీసుకొచ్చిన సంక్షోభం, ప్రస్తుతం రైతులకు ఎదురయ్యే సమస్యలకు కారణమైంది. అయితే, ఇదే సమయములో, ఆర్గానిక్ మిర్చికి డిమాండ్ పెరగడం కూడా ఒక కారణం కావచ్చు. ఈ పరిస్థితుల్లో, సాంకేతికత, ఆర్గానిక్ సాగు విధానాలు, మిర్చి పంటలను విదేశీ మార్కెట్లో ఉత్పత్తి చేయగల మార్గాలు, ఖమ్మం రైతులకు ఒక కాంతి రేఖలా కనిపించవచ్చు.

### పురుగుమందుల అధిక వినియోగం

ఖమ్మం జిల్లాలో సగటున ఒక్కో రైతు 40 సార్లు పురుగుమందులు వాడుతున్నప్పటికీ, వాటి అవశేషాలు అధికంగా ఉంటాయి. దీనివల్ల, మిర్చి పంటల నాణ్యత దెబ్బతినడం , పురుగుమందుల అవశేషాలు విదేశీ మార్కెట్లో ఆమోదించబడకపోవడం జరుగుతోంది. ఇందువల్ల, రైతులు తమ పంటకు మంచి ధరల్ని పొందడంలో విఫలమవుతున్నారు. పురుగుమందులను ఎక్కువగా వాడడం వల్ల, మిర్చి పంట మీద రసాయనాలు ఎక్కువగా మిగిలిపోతాయి. దీంతో, మిర్చి పంట యొక్క నాణ్యత తగ్గిపోతుంది. ఎకరం మిర్చి సాగుకు సగటున 1.5 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అంతేకాదు, దిగుబడిల కోసం రైతులు భారీగా ఖర్చు చేస్తున్నా, మార్కెట్లో సరిపోయే ధరను పొందడం కష్టం అవుతోంది.

### విదేశాల్లో తగ్గిన డిమాండ్

ఖమ్మం మిర్చి యొక్క ఘాటు ప్రత్యేకత, గతంలో విదేశీ మార్కెట్‌లో మంచి ఆదరణ పొందింది. కానీ ఈ ఏడాది, పెరిగిన పురుగుమందుల ప్రభావంతో విదేశీ దేశాల్లో మిర్చి మీద డిమాండ్ తగ్గిపోయింది. దీంతో, ఖమ్మం మిర్చి పై గిరాకీ పడిపోయింది, ధరలు క్రింది స్థాయికి చేరుకున్నాయి.

### ఆర్గానిక్ మిర్చి పై దృష్టి: విదేశీ మార్కెట్ మార్పు

ప్రస్తుత పరిస్థితే, పర్యావరణ పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టే దేశాలు, రసాయనాల అధిక వినియోగంతో నిండిన మిర్చి బదులు ఆర్గానిక్ మిర్చికి మొగ్గుచూపుతున్నాయి. అధిక రసాయనాల వినియోగం వల్ల, మిర్చి పంటల్లో నాణ్యత క్షీణించడంతో, విదేశీయులు ఇప్పుడు ఆర్గానిక్ మిర్చి పంటలను ఆశిస్తున్నారనే విషయం స్పష్టం అయింది. మిర్చి ధరలు పడిపోవడం %-% రైతుల ఆర్థిక బాధలు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో, ఖమ్మం జిల్లాలో సగటు ధర 17,000 రూపాయల వరకు ఉండగా, 2022-23లో ఆ ధర 20,000 రూపాయలకు పైగా పెరిగింది. అయితే, ఈ ఏడాది పంట వచ్చినప్పుడు ధరలు కేవలం 12,000 రూపాయలవరకు పడిపోయాయి. ఇదే సమయంలో, ఖమ్మం జిల్లాలో 59,000 ఎకరాల్లో రైతులు మిర్చి సాగు చేశారు. వీటి ద్వారా దాదాపు 1,18,000 మెట్రిక్ టన్నులు పంట దిగుబడి అవుతుందని ఒక అంచనగా ఉన్నది. అదేవిధంగా ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ కు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి కూడా రైతులు భారీ ఎత్తున మిర్చి పంటను ఇక్కడకు తీసుకువస్తున్నారు.

### ఎగుమతులపై ప్రభావం

**ఖమ్మం జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు మరియు విదేశాలకు మిర్చి ఎగుమతులు జరుగుతున్నాయి. కానీ, ఈ ఏడాది సరాసరి ధర తగ్గిపోవడం, దిగుమతులపై ప్రభావం చూపిస్తుంది. అంతర్జాతీయ మార్కెట్ కూడా తగ్గిన డిమాండ్, తక్కువ క్వాలిటీ పెరిగిన వలన, 2023-24 సంవత్సరంలో దృష్టిని ఆర్గానిక్ పంటల వైపున చేర్చింది.**